భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీల్లేట్ అధికార పరిధి
సివిల్ అప్పీల్ సంఖ్య(లు)-9761/2018

(ఎస్.ఎల్.పి(సి). సంఖ్య –8006/2018 నుండి ఉత్పన్నమయినది)

పి. వెంకటరమణప్ప ....... అప్పీలుదారు(లు)

వర్సెస్

కె.సి. వెన్నప్ప @ సమన్న మరియు ఇతరులు ...... ప్రతివాదు(లు)

ఉత్తర్వు

అనుమతి మంజూరు చేయబడినది.

సమన్లు అందచేయబడినను ప్రతివాదుల కొరకు ఎవరు హాజరు కాలేదు. ప్రతివాదుల సంఖ్యలు:4మరియు 5లను కూడాఇంప్లీడ్చేసినందుకుస్పెసిఫిక్పెర్ఫార్మెన్స్ కొరకుప్రతివాదుల సంఖ్యలు:1నుండి3లకు వ్యతిరేకముగా విచారణన్యాయస్థానము నందు వాది –అప్పీలుదారు ఒక దావా వేసెను.ప్రతివాదుల సంఖ్యలు: 4 మరియు 5లకు అమ్మటకు ముందు ప్రతివాదుల సంఖ్యలు: 1 మరియు3ల యొక్క పూర్వీకుల చేత 20వ తారీఖు, ఫిబ్రవరి నెల ,2009న తనకు అనుకూలంగా అమలు చేయబడిన ముందస్తు ఒప్పందం తన వద్ద గలదని వాది వాదించినాడు. (08-04-2009వ తారీఖున రిజిస్టర్ చేయబడిన విక్రయ దస్తావేజును చూడుము.)

అందరిని కక్షిదారులుగా పొందుపరుస్తూ వాది దావాను దాఖలు చేసెను. ఉపశమనక్లాజులో ప్రార్ధన చేయునప్పుడు , విక్రయ దస్తావేజును తనకు అనుకూలముగా అమలు చేయడానికి ప్రతివాదుల సంఖ్యలు: 1నుండి 3లను

ఆదేశించవలసినదిగాఅభ్యర్థించెను.దావా పాక్షికంగా డిక్రీ అయినది (తారీఖు: 6-5-2014 నాటి ఓ.యస్. సంఖ్య: 18/2010 దావా యొక్క తీర్పు మరియు డిక్రీలను చూడుము.)

తద్వారా నష్టపడిన వాది ,అప్పీలుచేయుటకు ప్రాధాన్యత ఇచ్చెను.అప్పీలుజరుగుతున్న క్రమములో,దేనిలోనయితే విక్రయ దస్తావేజు యొక్క అమలు కొరకుప్రతివాదుల సంఖ్యలు: 1 నుండి 3లస్థాన ంలో ప్రతివాదుల సంఖ్యలు: 1నుండి 5లను ప్రత్యామ్నాయంగా పెట్టుటకు ప్రతివాదుల సంఖ్యలు: 1నుండి 5లకు వ్యతిరేకముగా ఒక డిక్రీను కోరుటకు ప్రార్ధన చేయబడినదో దాని కొరకు సివిల్ ప్రొసిజర్ కోడ్ ,1908 (సంక్షిప్తంగా "కోడ్") యొక్క ఆర్డర్ 6రూల్ 17 క్రింద సవరణ కోరుతూ ఒక దరఖాస్తును దాఖలు చేసెను.మొదటి అప్పీలేట్ కోర్టుచే సదరుప్రార్ధన నిరాకరించబడినది.

మొదటి అప్పీలేట్ కోర్టుచే ఇవ్వబడిన ఉత్తర్వుచే నష్టపడుట వలన , ఉన్నత న్యాయస్థానము నందు సివిల్ రివిజనుకు ప్రాధాన్యత ఇవ్వబడినది. ఉన్నత న్యాయస్థానము సవాలు చేసిన ఉత్తర్వు చేత సివిల్ రివిజన్ ను కొట్టివేసినది.తద్వారా నష్టపడినందువలన, ఈ న్యాయస్థానములోఅప్పీలుకుప్రాధాన్యత ఇవ్వబడినది.

అప్పీలుదారు యొక్క న్యాయవాది యొక్క వాదనలు వినిన తరువాత ,ప్రతివాదుల సంఖ్యలు: 1 నుండి 3 మరియు 4 మరియు 5గా విచారణ దిగువ కోర్టు యందు రెస్పాండెంటులు పొందుపరచినప్పటికి , ప్రతివాదుల సంఖ్యలు: 4 మరియు 5లకు వ్యతిరేకముగా ఉపశమనము కోరుతూ ప్రార్ధన చేయుటలో న్యాయవాది వైపున లోపమున్నది,తద్వారా ప్రతివాదుల సంఖ్యలు: 4 మరియు 5లకు వ్యతిరేకముగా ఆ ప్రార్ధన జరగాలి కాని , వాదిని బాధించకూడదుఅని మేము ఒక అభిప్రాయానికి వచ్చాము. సవరణను కోరుచు చేసిన దరఖాస్తును అప్పీలేట్ కోర్టు అనుమతించాల్సిఉంది. వ్రాతపూర్వక ప్రకటనలోప్రతివాదులచే పేర్కొన్నబోయే

న్యాయసమ్మతమైన అభ్యంతరానికి లోబడి ఉండేటటువంటి దరఖాస్తును మేము అనుమతిస్తున్నాము.

సవాలు చేసిన ఉత్తర్వు కొట్టివేయబడినది ,చట్టప్రకారం అప్పీలును నిర్ణయించవలసినదిగా న్యాయస్థానమును మేము కోరుచున్నాము.

అప్పీలు అనుమతించబడినది.ఖర్చులు లేవు.

..........న్యాయమూర్తి

(అరుణ్ మిశ్రా)

..........న్యాయమూర్తి

(వినీత్ సరన్)

న్యూఢిల్లీ;

సెప్టెంబర్ 19, 2018

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు /ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.